క్లుప్తంగా

నేటి నుంచి మూడో విడత శిక్షణ

దేవరకొండ : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు బుధవారం నుంచి రెండు రోజుల పాటు మూడో విడత శిక్షణ కార్యక్రమం ఉంటుందని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు సెషన్ల వారీగా శిక్షణ కొనసాగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణా తరగతులకు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన అభివృద్ధికి విరాళం

దేవరకొండ : పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన అభివృద్ధి నిధికి ఆ సంఘం సభ్యురాలు జి.జయప్రద మంగళవారం రూ.10,116 కార్యదర్శి అంకం చంద్రమౌళికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భవన అభివృద్ధి నిధికి దాతలు అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధికి పెన్షనర్లు, దాతలు అందిస్తున్న తోడ్పాటు ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరి లింగయ్య, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బయ్య చిలుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి మంళవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సజ్జన్, లింగస్వామి, శివానందరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా పద్మావతి

కొండమల్లేపల్లి : బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలిగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన సున్నపోలు పద్మావతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ, మండల అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్‌లకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపునకు కృషి చేస్తానన్నారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ' లోకి మార్చాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

దేవరకొండ : ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యే బాలునాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ముదిరాజ్‌లను బీసీ ఏలోకి మార్చాలని ప్రభుత్వాలను కోరుతున్నామని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బుడిగ వెంకటయ్య, రాసమల్ల నాగయ్య, లింగయ్య, శ్రీను, రెడ్డి శంకర్, పంగ అజయ్, జింకల మధు, నీలం వెంకటయ్య, రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

దామరచర్లలో గాలివాన

మిర్యాలగూడ : దామరచర్ల మండల వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం నుంచి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొన్ని రోజులుగా వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు ఒక్కసారిగా చల్లటి వాతావరణానికి ఉపశమనం పొందారు.

కొండమల్లేపల్లిలో కేంద్ర బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కొండమల్లేపల్లి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయ్యగౌడ్, ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.

పూడికతీతపై నిర్లక్ష్యమేల?

- చెత్తా చెదారం, మట్టితో నిండిన డ్రెయినేజీలు
- వానొస్తే రోడ్లపైకి మురుగు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



వినోభానగర్ నుంచి వెళ్తున్న ప్రధాన నాలాలో ఏపుగా పెరిగిన చెట్లు



వరద కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని వరద కాల్వ(నాలా)లు, ప్రధాన మురుగు కాల్వల్లో వ్యర్థాలు, మట్టి, పిచ్చిమొక్కలతో పూర్తిగా నిండిపోయింది. ఈ వరద కాల్వ ఒకటి హనుమాన్ పేట మీదుగా రెడ్డి కాలనీ, ముత్తిరెడ్డికుంట, వినోభానగర్, సుందర్‌నగర్, గాంధీనగర్‌ల మీదుగా హౌసింగ్‌బోర్డులోని చిన్న చెరువులోకి చేరుతుంది. మరో వరద కాలువ నందిపాడు నుంచి బంగారుగడ్డ, రాంనగర్, షాబునగర్, సీతారాంపురం మీదుగా చిన్న చెరువులోకి వరద కాలువ ఉంది. అయితే ఆయా వరద కాల్వల ద్వారా ఈ చెరువులోకి భారీగా వ్యర్థాలు చేరుతున్నాయి. దీంతో వరదకాలువల్లో నుంచి మురుగునీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో దురువాసన వెదజల్లుతున్నాయి. పట్టణంలో కొద్దిపాటి వర్షకాలం అరంభం అనగానే వీధులన్ని జలయమంగా మారి పట్టణవాసులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. అదే విధంగా ఈ ప్రధాన వరద కాలువల్లో జంతువులు, పక్షులు, చిన్నారులు మృత్యువాత పడుతున్న సమయంలో ఈ కాలువల్లో వేసి చేతులు దులుపుకుంటున్నారు. అంతేగాక కాల్వల్లో సిల్ట్(మట్టి)తో పూడుకుపోయింది.

అధ్వానంగా డ్రెయినేజీలు

మున్సిపాలిటీలో 48 వార్డులుండగా ఆయా వార్డుల్లో ఉన్న మురుగు కాల్వలను శుభ్రం చేయకపోవడంతో మురుగు రోడ్లపైకి వెళ్లి దుర్వాసన వెదజల్లుతుంది. వర్షాలు వస్తే వార్డుల్లో ఉన్న పారిశుద్ధ్యంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారింది. వార్డుల్లో ఒక వైపు చెత్త చెదారం, మురుగుకాల్వలు నిండి ఉండటంతో దోమలు, ఈగల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వీటిని పూర్తి స్థాయిలో అరికట్టాలంటే వార్డుల్లో పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరం, దోమల వ్యాప్తి చెందకుండా క్లోరినేషన్, ఫాగింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉంది. వర్షాకాలంలో ప్రధానం వ్యాధులు సంభవించే ప్రమాదం ఉంది. అదే విధంగా పారిశుద్ధ్య సిబ్బంది వివిధ ప్రాంతాల్లో సేకరించిన చెత్తా చెదారాన్ని ఇళ్ల మధ్యలోనే డంప్ చేయడంతో వర్షాకాలంలో మరింత ఇబ్బంది మారింది. అధికారులు ఇప్పటికైన ప్రజలు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి



ప్రధాన నాలాలలో సిల్ట్ అధికంగా ఉంది. వర్షాలు వస్తే చాలా వరకు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. అదే విధంగా ఈ నాలాలలో మట్టితో పాటు ఏపుగా పెరిగిన చెట్లతో నాలా పరిసరాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా చిన్న మురుగు కాలువలు కూడా సరిగా తీయడం లేదు, అదే విధంగా ఫాగింగ్ కూడా చేయకపోవడంతో దోమలు విపరీతంగా వస్తున్నాయి.

– మేడి నవీన్‌కుమార్, మిర్యాలగూడ

కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తా



ప్రస్తుతం వరదకాల్వల్లో పేరుకుపోయిన మట్టితో పాటు ఏపుగా పెరిగి చెట్లను తొలగించే విషయంపై కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం. అదే విధంగా వార్డులో మురుగు కాల్వలతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేస్తాం. మురుగు కాల్వలను శుభ్రం చేయిస్తాం. ప్రజలు కూడా మురుగుకాల్వల్లో ప్లాస్టిక్ వంటి వ్యర్థాలు వేయొద్దు.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్

బాల్యంలోనే భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలి



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

దేవరకొండ : బాల్యంలోనే భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి అన్నారు. కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న ప్రారంభమైన సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఈ ఫైలింగ్ ఆఫ్ ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్స్ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నెమ్మికంటి గౌరీశంకర్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.ఎస్.శారదాదేవి, బాలు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారు పేరు కుందూరు



నిడమనూరు : మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి



నిడమనూరు : కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌కు హాజరైన కార్యకర్తలు

నిడమనూరు : అభివృద్ధికి మారు పేరు కుందూరు అనేది ప్రజలందరికీ తెలుసని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడమనూరులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వాటికి సొంత భవనాలు తన హయాంలోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించిన విధంగానే అత్యధిక మెజార్టీతో రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి జానారెడ్డి బ్రాండ్ అని తమ తండ్రి అడుగుజాడల్లో తాము నడుస్తామని తెలిపారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం అధ్యక్షతన నిర్వహించిన ఈ మీటింగ్‌లో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, జెడ్పీవైస్ చైర్మన్ పెద్దులు, జెడ్పీటీసీ రామేశ్వరి మట్టారెడ్డి, రంగశాయిరెడ్డి, లింగారెడ్డి, వెంకటరమణ, సైదయ్యనాయుడు, మల్లయ్య, వెంకటరెడ్డి, మేరెడ్డి వెంకట్రాహుల్, మేరెడ్డి పుష్పలత, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శివ, లక్ష్మారెడ్డి, వీరయ్య, వెంకట్, వివేక్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండాలి



ఎమర్జెన్సీ లైట్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : నియోజవకర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతోపాటు ఎమర్జెన్సీ లైట్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ పట్టణంలోని 89 పోలింగ్ కేంద్రాల కోసం తీసుకొచ్చిన ఎమర్జెన్సీ లైట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఎమర్జెన్సీ లైట్లను వాడుకోవాలని సూచించారు. మండలాల్లో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎంఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలతోపాటు కూలర్లు, స్టాండింగ్ ఫ్యాన్లు, తాగునీరు, మజ్జిగ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. హోం ఓటింగ్ ఇంకా 35 ఓట్లు మిగిలి ఉన్నాయని వారికి ఈనెల 8న ఓటింగ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, తహసీల్దార్లు హరిబాబు, జవహర్, సురేష్, మున్సిపల్ ఇంజనీర్ వెంకన్నలు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న రఘువీర్‌రెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో త్రిపురారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేశారు. మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా బీఆర్ఎస్‌లో చేరారు. తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కెతావత్ శంకర్ నాయక్, త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చి రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు సైదయ్య, భాస్కర్ నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

దేవరకొండ : నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం చందంపేట మండలం పాత తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే బాలునాయక్ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాల నరసింహారెడ్డి, ఎంఎ సిరాజ్ ఖాన్, బుజ్జి లచ్చిరామ్, హరికృష్ణ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

ఎన్నికల్లో రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయం

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



డిండి : ఎర్రగుంటపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : దామరచర్లలో ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

డిండి : నల్లగొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపుతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రగుంటపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రోజు రోజుకు ప్రజాదరణ పెరిగి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. అనంతరం మండలంలోని ప్రతాప్‌నగర్‌లోని వివిధ పార్టీలకు చెందిన 10 కుటుంబాలను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిర్పతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండలాధ్యక్షుడు రాజేష్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, విష్ణువర్ధన్‌రెడ్డి, సాయికుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి : లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంతోపాటు జైత్రాం తండాలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. ఇటీవల ప్రభుత్వం రైతులకు రైతు భరోసా నగదును వారి ఖాతాల్లో వేసిందని, ఆగస్టు 15లోపు రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఈవీఎం మిషన్‌లోని 3వ నంబర్ హస్తం గుర్తుకు ఓటు వేసి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, గాలం వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

అడవిదేవులపల్లి : ఈనెల 13వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, రామ్మూర్తి, నర్సింహ్మారావు, నాగేశ్వర్‌రావు, హనుమయ్య, హరిష్, అశోక్, బిక్షం, మల్లిఖార్జున్, గంగరాజు, అజయ్, లక్ష్మయ్య, సైదయ్య, వీరాంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

హాలియా : ఇండియా కూటమి బలర్చిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు పిలుపు నిచ్చారు. కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 11, 12వ వార్డుల్లో కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె బషీర్, శ్రీహరి, ముత్యాలు, వెంకటేశ్వర్లు, కొండయ్య, ధనమ్మ, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం ఎంపీపీ రేఖరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, ముత్యాలు, ఎంఏ.ఖైసర్‌ఖాన్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, వెంకటేశ్‌యాదవ్, శంకర్‌గౌడ్ సుధాకర్, మల్లేష్‌యాదవ్, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మెజార్టీ కోసమే ప్రయత్నం

నిడమనూరు : నల్లగొండ లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన గెలుపు ఖాయమని, అధిక మెజార్టీ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం అనంతరం కాంగ్రెస్ నాయకుడు మేరెడ్డి వెంకట్రాహుల్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రైతు భరోసాను రైతుల ఖాతాల్లో వేసిందన్నారు. ఆగష్టు 15నాటికి రైతు రుణ మాఫీని కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. ఆయన వెంట జెడ్పీటీసీ నందికొండ రమేశ్వరి మట్టారెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం



మిర్యాలగూడ : ఉట్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలోని ఇంటింటికి తిరిగి ఎన్నిక ప్రచారం నిర్వహించిన అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, చంద్రశేఖర్ రావు, వెంకన్న, కలమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని బంగారెడ్డికుంట తండాలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని మంగళవారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రశ్రీనునాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

ఎన్నికల కోడ్‌తో రైతు భరోసాకు ఆలస్యం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సకాలంలో రైతులకు రైతు భరోసా నగదు జమ చేయలేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జ్ దాసరి డానియేల్ అన్నారు. మంగళవారం పట్టణంలో ప్రచారం నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రైతుబంధు డబ్బులు వ్యవసాయశాఖ అధికారుల ఖాతాల్లో ఉన్నాయన్నారు. రైతులందరికీ ఆగస్టు 15నాటికి రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయనున్నట్లు తెలిపారు. కనీస మద్దతు ధర చట్టబద్ధత తీసుకొస్తామన్నారు. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. పంట నష్టపోయిన రైతులందరికీ 30రోజుల్లో బీమా పరిహారం చెల్లించేలా చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, నాయకులు పగిడి రామలింగయ్య, చిలుకూరు బాలు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, పోలగతాని వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శ

హాలియా : అనుముల మండలంలోని పాలెం గ్రామానికి చెందిన కాట్నం యాదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్లగొండలోని రివర్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం రివర్ నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి యాదయ్యను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

వేములపల్లి : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేములపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి, మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, ఎంపీటీసీ చలబొట్ల చైతన్య, రొండి శ్రీనివాస్, పుట్టల సైదులు, సైదులు, ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఆ క్లబ్ డిస్ట్రిక్ట్ పీఆర్ఓ భవాని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ పద్మావతి, రీజియన్ సెక్రటరీ అనిత, వాసవి, వనిత క్లబ్‌ల కార్యదర్శులు పుష్పావతి, వని త అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, శ్రీదేవి, ట్రెజరర్ సు శ్మిత, పద్మావతి, పద్మావతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

వైభవంగా గంగమ్మ జాతర



గంగమ్మ జాతరకు తరలివచ్చిన భక్తులకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని తడకమళ్ల గ్రామంలో మంగళవారం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగమ్మ తల్లికి మహిళలు బోనాలను సమర్పించారు. పరిసర గ్రామాలకు చెందిన కామేపల్లి, రావులపెంట, మొల్కపట్నం, తక్కెళ్లపాడు, తడకమళ్ల, సల్కునూరు గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అదే విధంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జాతరలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తడకమళ్ల గ్రామానికి చెందిన యాదవులు ముక్క లింగయ్య, జటంగి సైదులు, మల్లయ్య, శ్రీను, సోములు, వెంకన్న, భిక్షం, కొమ్ము సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పలువురు నాయకులు రాజీనామా

వేములపల్లి : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాజీనామా చేసిన పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమికి పోషించిన మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోటీ చేస్తున్న రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ రాజీనామా చేసిన వారిలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మవెంకటయ్య, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మగోవింద్, మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, రాజు, పీఏసీఎస్ డైరెక్టర్లు సైదులు, నాగమ్మ సైదులు, శంభులింగం, వీరేందర్, రామచంద్రు, వెంకటయ్య, ఇరుగుదిండ్ల రాజు పాల్గొన్నారు.